


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 24, ఫిబ్రవరి 2026 పేజీలు:4


# పాలకుర్తిలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి





పాలకుర్తి, (ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 23:

సేవాలాల్ మహారాజు జయంతి సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజన సోదర సోదరీమణులతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజన యువత, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహరాజ్ గిరిజన సమాజానికి మార్గదర్శకులు, సమానత్వం, సేవా భావం, ధైర్యసాహసాలకు ప్రతీక అని అన్నారు. ఆయన మిగతా 2లో..

# హాస్టల్‌లో విద్యార్థినుల సమస్యలపై స్పందించిన యశస్వినీరెడ్డి



- ఆకస్మిక తనిఖీ, అధికారులకు కఠిన ఆదేశాలు
- ఎమ్మెల్యే సందర్శనతో ఆందోళన విరమించిన విద్యార్థినిలు



పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 23:

పాలకుర్తి మండలంలోని గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో సరైన భోజనం అందించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థినులు సోమవారం హాస్టల్ ప్రాంగణంలో ఆందోళన చేపట్టారు. మెనూ ప్రకారం ఆహారం ఇవ్వడం లేదని, నాణ్యత లేని భోజనం అందిస్తున్నారని, పలు రోజులుగా మిగతా 2లో..





# పాలకుర్తిలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి





(మొదటి పేజీ తరువాయి)

చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో మరిన్ని కార్యక్రమాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయాలు గిరిజనుల ఐక్యతకు పునాది అని తెలిపారు. గిరిజన హక్కుల పరిరక్షణలో తమ వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని అన్నారు. యువత మహరాజ్ బాట లో నడిచి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకల సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా పాలకుర్తి మండలంలో సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ మండలాల అధికారులు, చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థినుల సమస్యలపై స్పందించిన యశస్వినీరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సమస్యను తెలియజేసినా పరిష్కారం కాలేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆరోగ్యం దెబ్బతింటోందని, చదువుపై కూడా ప్రభావం పడుతోందని వారు పేర్కొన్నారు. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి వెళ్లగా వెంటనే స్పందించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించినారు, నేరుగా విద్యార్థినులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఒక్కో విద్యార్థినితో మాట్లాడి భోజన నాణ్యత, మెనూ అమలు, వసతి సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ వంటశాలను పరిశీలించి, ఆ రోజు సిద్ధం చేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. బియ్యం, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, సరఫరా రికార్డులు, హాజరు పట్టికలు తదితర పత్రాలను కూడా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించడంలో లోపాలు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. గూడూరు హాస్టల్ పరిస్థితిపై పూర్తి వివరాలు జిల్లా కలెక్టర్ కి తెలియజేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని స్పష్టం చేశారు. తక్షణమే విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రభుత్వ పథకాల అసలు ఉద్దేశ్యం విద్యార్థుల సంక్షేమం. అందుకు అనుగుణంగా హాస్టళ్లలో ఆహారం, వసతి, పరిశుభ్రత విషయంలో ప్రమాణాలు తప్పక పాటించాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇకపై హాస్టల్ నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తక్షణ స్పందనతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను ప్రత్యక్షంగా విని, వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య త్వరితగతిన పరిష్కారమవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఆహార నాణ్యత, నిర్వహణ విధానంపై అధికార యంత్రాంగం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. విద్యార్థినుల సంక్షేమం కోసం తీసుకున్న ఈ చర్యలు ఇతర హాస్టళ్లకు కూడా మార్గదర్శకంగా నిలవనున్నాయి.







# వేసవిలో తాగునీటి ఎద్దడి రావొద్దు



- మునిసిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 23:

వేసవిని దృష్టిలో పెట్టుకొని వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా కూడా తాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని మునిసిపల్ చైర్ పర్సన్ మిడిదొడ్డి మాధవి రమేష్ అధికారులను ఆదేశించారు. చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన మరునాడే తాను ప్రాతినిధ్యం వహించే 33వ వార్డులో వార్డ్ ఇన్చార్జ్ కూరగాయల రవి నేతృత్వంలో నూతన బోరు మోటారు బిగించి వార్డువాసులకు భరోసా కల్పించారు. బోరు మోటారు నుంచి అంతర్గత పైప్ లైన్ లు బిగించి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.



# శ్రీకృష్ణ భగవాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం విజయవంతం చేయండి

- యాదవ ఆత్మబంధువులకు ఘన స్వాగతం పలుకుదాం
- అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్

కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 23:

అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని పదర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ దేవాలయం లో శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బై కాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. సోమవారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 26 అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండల కేంద్రంలో శ్రీకృష్ణ భగవాన్ విగ్ర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేయుచున్న యాదవ ఆత్మ బంధువులు మాజీ మంత్రి.ఎమ్మెల్యే తలసాని శ్రీనివా స్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఎమ్మెల్సీ అనిల్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే లు బైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్‌లతో పాటు యాదవ మహాసభ ప్రతినిధులకు శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారి దేవరకొండ చౌరస్తా వద్ద. ఘనంగా స్వాగతం పలికేందుకు పూర్తి ఏర్పాట్లు చేశామని, ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బై కాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు నిచ్చారు. ప్రపంచ దేశాలకు శ్రీకృష్ణ భగవానుడు. భగవద్గీత మార్గదర్శమని ఆయన కొని . ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అచ్చంపే ట. కల్వకుర్తి. నాగర్ కర్నూల్ నియోజకవర్గాల నుండి యాదవ బంధుమిత్రులు భారీగా తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈడ మోని లాల్ యాదవ్. కల్వకుర్తి. వంగూర్ మండలాల యాదవ మహాసభ అధ్యక్షులు రుక్కయ్య యాదవ్. ఈడమోని తిరుపతయ్య యాదవ్. యాదవ మహాసభ యువజన సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ తిరుపతయ్య యాదవ్. గౌరవ అధ్యక్షులు పుల్లయ్య యాదవ్. శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాద బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 23:

ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన మహిళకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి వైద్యులకు సూచించారు. పదవ వార్డుకు చెందిన మంగలి నాగమ్మను స్థానిక కౌన్సిలర్, మునిసిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి బాధితురాలిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, సత్యం సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# కిక్ బాక్సింగ్‌లో రుద్రకు గోల్డ్ మెడల్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 23:

వనపర్తి జిల్లా కేంద్రంలోని పదవ వార్డు నాగవరం కు చెందిన రుద్ర కిక్ బాక్సింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించాడు. సీఎం కప్ లో భాగంగా ఈనెల 20, 21న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో వనపర్తి జిల్లాకు చెందిన ఆర్టీసీ కండక్టర్ శ్రీధర్ కుమారుడు రుద్ర అత్యంత ప్రతిభ చాటి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా రుద్రను కరాటే మాస్టర్ శేఖర్, కోచ్ శివకృష్ణ అభినందించారు.






# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభం

- ఫీల్డ్ విజిట్ చేసిన మునిసిపల్ అధికారులు
- మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్

మీర్‌పేట్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 23:

మీర్ పేట్ 60వ డివిజన్ లోని సాయి సామ్రాట్ నగర్ కాలనీలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అవుట్ లెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దీర్ఘకాలికంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులతో కలిసి మహేశ్వరం శాసన సభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి దృష్టికి మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ తీసుకుపోయారు. ఈ నేపథ్యంలో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సమస్య ను పరిష్కరించాలని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళను ఆదేశించడంతో సోమవారం అనిల్ కుమార్ యాదవ్ తో పాటు బడంగ్పేట్ సర్కిల్ డిఈ వెంకన్న, ఏఈ సౌమ్య, వర్క్ ఇన్స్పెక్టర్ అశోక్ లు ఫీల్డ్ విజిట్ చేసి త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు లక్ష్మారెడ్డి, విమల్ శుక్ల, పర్వతాల్ రెడ్డి పాల్గొన్నారు.



# బీజేపీ నేతలపై కాంగ్రెస్ ఫిర్యాదు

నాచారం, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 23:

ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్‌లోని హెచ్ఎంటి కమాన్ వద్ద బీజేపీ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని ఉద్దేశపూర్వకంగా దహనం చేసిన ఘటనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనకు బాధ్యులైన బీజేపీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాచారం పోలీస్ స్టేషన్ లో అడ్మిన్ ఎస్ఐ వెంకటయ్య కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, తుంగ తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, అశ్వత్థామ రెడ్డి, బండారి రఘు, సంతోష్ రెడ్డి, ఎస్సీ సెల్ చిలుక నరేష్, ఎన్ఎస్‌యూఐ గౌడెల్లి రాకేష్, యూత్ కాంగ్రెస్ చందన్ యాదవ్, జూపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతి పత్రం అందజేసిన అంగన్వాడీలు

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 23:**

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డికి అంగన్వాడీలు విజ్ఞప్తి చేశారు. సోమవారం వనపర్తి లోని నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 18 వేల జీతంతో పాటు టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో పక్కా భవనాలు నిర్మించాలని, అద్దె భవనాల్లో అద్దెలు చెల్లించలేకపోతున్నామని వాపోయారు. నిత్యవసర సరుకులతో పాటు మెస్ చార్జీలు పెంచాలని వితంతువులకు పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లు, హెల్పర్లకు ఇతర డిపార్ట్మెంట్ల పనులు అప్పగించవద్దని ప్రభుత్వ పాఠశాలలతో పాటు తమకు కూడా సెలవులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సభ్యులు రమాదేవి, నారాయణమ్మ, కృష్ణవేణి, రాధ, సావిత్రి, సూర్య కళ పాల్గొన్నారు.



## కాలనీ అధ్యక్షుడిగా జయరాజు

- శాలువాతో సత్కరించిన సాయిజన్ శేఖర్

**నాచారం, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 23:**

బాపూజీ నగర్ మరియు సరస్వతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వనం జయరాజు రెండవసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.నాచారం డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ సహకారంతో గత పదేళ్లుగా సరస్వతి నగర్ కాలనీలో కొనసాగుతున్న ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే కాలనీలోని ఖాళీ స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో హనుమంతరావు, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, రోహిత్, ఈశ్వర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

- ఇల్లులేని వారికీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గృహాలు మంజూరు చేయిస్తా
- మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 23:**

కల్వకుర్తి మున్సిపాలిటీలోని 7వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్స న్ రత్న మాల మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి అండగా నిలుస్తుందని అన్నారు. మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో ఇల్లులేని వారికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అందరికీ ఇల్లు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ AE ఎస్ కవిత , వార్డ్ ఆఫీసర్ నాగేంద్ర, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, మాజీ వార్డ్ మెంబర్ సామ బంగారయ్య, రావుల చెన్నకేశవులు పంబాల అంజన్ కుమార్ పంబాల బాలరాజ్, రావుల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



## నాగవరంలో అప్రకటిత విద్యుత్ కోతలు

- సీనియర్ జర్నలిస్ట్ మల్యాల బాలస్వామి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 23:**

వనపర్తి జిల్లా కేంద్రంలోని పదవ వార్డు నాగవరంలో అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తున్నారని సీనియర్ జర్నలిస్ట్ మల్యాల బాలస్వామి ఆరోపించారు. ఎన్నో రోజులుగా తమ కాలనీలో విద్యుత్ శాఖ అధికారులు వేళా పాల లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నారని విమర్శించారు. అప్రకటిత విద్యుత్ సరఫరాపై గతంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఇకనుంచి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోతలు ఉండవని అధికారులు హామీ ఇచ్చి విఫలమయ్యారని ఆయన తప్పుబట్టారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి అప్రకటిత కోతలు లేని విద్యుత్తును సరఫరా చేయాలని కోరారు.



## సోహెల్ మదీనా బ్యాంగిల్స్ స్టోర్ ప్రారంభోత్సవం

**సదాశివపేట, (నేటి ఫోకస్‌న్యూస్/బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి 23:**

సదాశివపేటలోని శాస్త్రి రోడ్లో సోహెల్ మదీనా బ్యాంగిల్స్ స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైనదని, అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, లతీఫ్ కామెల్ కళింపటేల్ వాజిద్ మోటు నాయక్ పైల్వాన్ రోషన్ పటేల్ కుద్దూస్ కలీం బాబా నాగుల విజయ్ కుమార్ డాకురి అశోక్ గౌడ్ తులసి పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**సుభాష్‌నగర్, (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 23:**

పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట ముకుందరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పునూటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కమిటీ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెలా జీతాలు చెల్లించడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ డిమాండ్ చేశారు. గ్రామాల్లో కార్మికులను అక్రమంగా తొలగిస్తున్న సర్పంచులపై చర్యలు తీసుకోవాలన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం నేరుగా కార్మికుల ఖాతాలో జీతం జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాచర్ల మల్లేశం, కమిటీ సభ్యులు రవీందర్‌రావు, కాశిపాక శంకర్, గాజర్ల రాజు, రుద్రారపు నాంపల్లి, మధు, నక్క స్వరూప, కొత్తూరి మల్లయ్య, ఆకునూరి సుధాకర్, భిక్షపతి, శ్రీకాంత్, చంద్రయ్య, కుమార్, లత, చంద్రశేఖర్ పాల్గొన్నారు.